
# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 108 | పేజీలు: 4 | వెల: 4/- | సోమవారం 11, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఓహియో గవర్నర్ సలహాదారుగా ఖమ్మం మహిళ



ఖమ్మంటౌన్, నవంబరు 10(నమస్తే ఉదయం): అమెరికాలోని ఓహియో రాష్ట్ర గవర్నర్ సలహాదారుగా తెలుగు మహిళ రామసహాయం రాధిక నియమితులయ్యారు. ఖమ్మం నగరానికి చెందిన బుచ్చిరెడ్డి- నిర్మల దంపతుల పెద్ద కుమార్తె రాధిక 2006లో గద్వాల్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. అనంతరం వివాహం చేసుకొని భర్త రఘురాంరెడ్డితో కలిసి అమెరికా వెళ్లారు. అక్కడ వివిధ కంపెనీల్లో ఆమె ఉన్నత హోదాల్లో పనిచేశారు. నేషన్‌వైడ్ కంపెనీ సాఫ్ట్‌వేర్ డైరెక్టర్‌గా రాధిక బాధ్యతలు నిర్వర్తించారు. ఈనెల 8న ఓహియె రాష్ట్ర గవర్నర్ మైక్ డివైన్‌కు మైనారిటీ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ సలహాదారుగా నియమితులయ్యారు.



కురుమూర్తి స్వామిని దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి, రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత...



# దయచేసి పాలమూరు అభివృద్ధికి అడ్డుపడకండి...

- కోపముంటే నాపై కక్ష తీర్చుకోండి..
- ప్రాజెక్టులకు అడ్డుపడొద్దు
- పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే చరిత్ర నన్ను క్షమించదు
- జిల్లాలోని అన్ని ప్రాంతాలకు కృష్ణా జలాలను పారిస్తాం అమరరాజా కంపెనీలో 2వేల మంది స్థానికులకు ఉద్యోగావకాశాలు
- గ్రామాలు, తండాలకు బిటి రోడ్లు
- అమ్మాపూర్ బహిరంగసభలో సిఎం రేవంత్‌రెడ్డి
- వ్యాఖ్యలు రూ.110కోట్లతో కురుమూర్తి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మహబూబ్‌నగర్, నవంబర్ 10 (నమస్తే ఉదయం): ప్రయత్నాలను అడ్డుకోవాలని కొందరు చిల్లర రాజకీయాలకు పాల్పడు తున్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటే చరిత్రహీనులవుతారు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం నాడు చిన్నచింతకుంట మండలం, అమ్మాపూర్‌లోని కురుమూర్తి దేవాలయంలో స్వామివారిని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహతో కలిసి సి ఎం రేవంత్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అ నంతరం ఆలయ అభివృద్ధి కోసం రూ.110 కోట్లతో ఘాట్ రో డ్, ఎలివేటెడ్ కారిడార్ పనులకు సిఎం శంకుస్థాపన చేశారు. ఆలయ అభివృద్ధికి



అంచనాలు రూపొందించాలని అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అమ్మాపూర్‌లో ఏర్పా టు చేసిన బహిరంగ సభలో పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలనుద్దేశించి సిఎం ప్రసంగిస్తూ.. ఈ జిల్లా బిడ్డగా, పాలమూరు ప్రా జెక్టులు పూర్తిచేయకపోతే తనను చరిత్ర క్షమించదని అన్నారు.. తనపై



కోపం ఉంటే రాజకీయంగా కక్ష సాధించండి తప్ప.. ప్రా జెక్టులను అడ్డుకోవద్దని హితవు పలికారు. కాళ్లల్లో కట్టెలు పెట్టి కుట్రలు చేసి ఎవరైనా అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే పాలమూరు బిడ్డలు క్షమించరని ఘాటుగా హెచ్చరించారు.

పాలమూరు జిల్లాకు వలస వచ్చిన కెసిఆర్ ఇక్కడ ఎంపిగా గెలిచినా, ముఖ్యమంత్రిగా చేసినా ఈ జిల్లాకు నిధుల విషయంలో వివక్ష చూపారని, కెసిఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి వారి ప్రాంత అభివృద్ధికి మాత్రమే నిధులు మళ్లించి అభివృద్ధి చేసుకున్నారని వ్యాఖ్యానించారు. 60 సంవత్సరాల తర్వాత పాలమూరు జిల్లా బిడ్డకు ముఖ్యమంత్రి పదవి వచ్చిందని, ఆరు నూరైనా పాలమూరు జిల్లాకు నిధులు వరద పారించి ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పేదల తిరుపతిగా పేరొందిన కురుమూర్తి స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. తెలంగాణ నుంచే కాకుండా కర్నాటక, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారని అన్నారు. ఇలాంటి చారిత్రాత్మక దేవాలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కూడా పాలమూరు జిల్లా అనేక రంగాల్లో వివక్ష, నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. వలసలు, కరువుకు నిలయమైన పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం గత పాలకుల నిర్లక్షమేనని ఆరోపించారు. తెలంగాణ వచ్చి పదేళ్లు దాటినా వలసలు కొనసాగుతున్న సందర్భంలో జిల్లాలో అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసి పాడిపంటలతో విలసిల్లేటట్లు నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించారు. నారాయణపేట, కొడంగల్ ప్రాజెక్టును పూర్తి చేసి త్వరలో మక్తల్, నాగర్‌కర్నూల్, కొడంగల్ ప్రాంతాలకు కృష్ణా జలాలను పారిస్తామని సిఎం ప్రకటించారు. జిల్లాలో అమరరాజా బ్యాటరీస్ కంపెనీలో 2 వేల మంది స్థానిక నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ కల్పించి ఉద్యోగాలు ఇవ్వడానికి అంగీకారం కుదిరిందని చెప్పారు. ఈ ప్రాంతానికి ఏ కంపెనీ వచ్చినా స్థానిక నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ కల్పించి ఉద్యోగాలిచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాలో గ్రామ గ్రామానికి, తండాలకు బిటి రోడ్డు వేసేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పించి అవకాశాలు కల్పించి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ సభలో మహబూబ్‌నగర్, దేవరకద్ర ఎంఎల్‌ఎలు యన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కురుమూర్తి రాయను దర్శించుకున్న మొదటి సిఎం :**

సిసికుంట మండలం, కురుమూర్తి రాయస్వామిని దర్శించుకున్న మొట్ట మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర పుటల్లో నిలవనున్నారు. కురుమూర్తి స్వామి దేవాలయం ఏర్పాటైనప్పటి నుంచి భక్తులు లక్షల్లో వస్తున్నా వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.

ఈ నేపథ్యంలో సిఎం స్వామి వారిని దర్శించు కోవడంతో పాటు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి కోసమే

## రాష్ట్రంలో కులగణన డ్రామా

- బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలి
- బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచారు
- డిక్లరేషన్లన్నీ సిఎం రేవంత్ మెడకు పాములై చుట్టుకుంటాయి
- ఒక్కరైతుకైనా బోనస్ ఇచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా
- కాంగ్రెస్ విజయోత్సవాలకు దీటుగా వైఫల్యాల వారోత్సవాలు నిర్వహిస్తాం : కెటిఆర్

వరంగల్,నవంబర్10(నమస్తే ఉదయం): బిసిల ఓట్ల కోసమే ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని మాజీమంత్రి, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. హన్మకొండ బాల సముద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ నేతలు డ్రామాలు ఆడుతు న్నారని విమర్శించారు. గత ఎన్నికల కు ముందు అన్ని వర్గాలకు డిక్లరేష న్ల పేరుతో మభ్యపెట్టిన కాంగ్రెస్, ఒక్కవర్గానికి కూడా మేలు చేయలేదని మండిపడ్డారు. డిక్లరేషన్లన్నీ సిఎం రేవంత్ రెడ్డి మెడకు పాములై చుట్టుకుంటాయని హెచ్చరించారు. ఒక్క డిక్లరేషన్ కూడా అమల చేయని రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాది క్రితం ఇదే

మిగతా.. 2లో

సమగ్ర కుటుంబ సర్వేపై

## ఆందోళన వద్దు..

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



సిద్దిపేట, నవంబర్10(నమస్తే ఉదయం): ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణలో చరిత్మాత్మక ఘట్టమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఏపీవ్యాప్తంగా 87 వేల మంది ఎన్యుమరేటర్లతో సర్వే కొనసాగుతుందని చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఇవాళ(ఆదివారం) కుల గణన, సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... సర్వే వల్ల సంక్షేమ పథకాల కోత ఉండదు, ఎవరు ఎలాంటి

మిగతా.. 2లో



## గ్యారేజీకి గ్యారంటీలు

- కాంగ్రెస్ పథకాల అమలుపై బహిరంగ చర్చకు సిద్ధం!
- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్

హైదరాబాద్, నవంబర్ 10 (నమస్తే ఉదయం): తెలంగాణ డబ్బును సిఎం రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు పంపుతున్నారని, మహారాష్ట్రకు డబ్బులు పంపించే పనిలో సీఎం రేవంత్ బిజీగా ఉన్నారని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్ఎ టి.హరీశ్‌రావు ఆరోపించారు. మంత్రులు పాలన గాలికి వదిలేసి రాష్ట్రాలు, దేశాల బాట పట్టారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ, ఎంఎల్‌ఎలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, మాణిక్యరావులతో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, నిజాలు చెప్పటానికి మహారాష్ట్రకు వెళ్లిన రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి వచ్చారని విమర్శించారు. మహారాష్ట్రలో సీఎం రేవంత్ చెప్పినవన్నీ అబద్దాలే అని పేర్కొన్నారు. మహారాష్ట్రలో తాము ఏ పార్టీకి అనుకూలంగా.. వ్యతిరేకంగా ప్రచారం చేయమని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై వాస్తవాలు చెప్పటం తమ బాధ్యత అని చెప్పారు.

మహారాష్ట్రాలో బిఆర్‌ఎస్‌కు పొలిటికల్‌గా గ్రౌండ్ లేదని, అందుకే మహారాష్ట్ర ఎన్నికల్లో తాము పోటీ చేయటం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు.. గ్యారేజ్‌కు పోయాయని విమర్శించారు. రోడ్ల మీదున్న వడ్ల కుప్పలే.. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. రేవంత్ అబద్దాల ప్రవాహాన్ని మహారాష్ట్రలో కొనసాగించారని విమర్శించారు. మొదటి సంతకం ఏకకాలంలో రుణమాఫీ అన్నారని చెప్పారని, రుణమాఫీపై

మిగతా.. 2లో

# అవినీతిపరులను బిజెపి సహించదు

**హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఝార్ఖండ్‌ను లూటీ చేసింది**

**2014 తరువాత ఝార్ఖండ్‌కు అధికంగా నిధులు సరఫరా చేశాం**

**బొకారోలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ**

బొకారో: ఝార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ సారథ్యంలోని ప్రభుత్వంపై ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. సోరెన్ ప్రభుత్వ హయాంలో అవినీతి పెచ్చుమీరిపోయిందని మోడీ ఆరోపించారు. ఝార్ఖండ్‌లో అక్రమ గనుల కుంభకోణం గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో భారీ మొత్తంలో నగదు స్వాధీనం జరిగినట్లు చెప్పారు. ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం), కాంగ్రెస్ సంకీర్ణం ప్రజలను లూటీ చేసిందని ఆయన ఆరోపించారు. ప్రధాని మోడీ ఝార్ఖండ్ బొకారోలో ఒక ర్యాలీలో ప్రసంగిస్తూ, 'సోరెన్ ప్రభుత్వం ఝార్ఖండ్‌ను దోచుకుంది. మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ఆ అవినీతిపరులకు కఠినాతికఠిన శిక్ష పడేలా కోర్టులో పోరాడతాం.

మీకు న్యాయంగా దక్కవలసిన డబ్బును మీ ప్రయోజనార్థం, మీ పిల్లల భవిష్యత్తు కోసం వినియోగిస్తాం' అని చెప్పారు. మోడీ జెఎంఎంను తూర్పారపడుతూ, 'వారి (జెఎంఎం) నాయకులు ఇసుక తవ్వకం ద్వారా కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు. వారి వద్ద నోట్ల గుట్టలు బయటపడ్డాయి. వారికి ఆ నోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అది మీ నుంచి లూటీ చేసిన డబ్బు కాదా?' అని




అన్నారు. సోనియా గాంధీ, ఆతరువాత ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలోని పూర్వపు కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ప్రధాని మోడీ విమర్శలు చేశారు. 2004 నుంచి 2014 వరకు దశాబ్దంపైగా ఝార?ండ్‌కు రూ. 80 వేల కోట్లు కేటాయించడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తంటాలు పడింది.

కానీ 2014 తరువాత మీ మద్దతుతో మేము గత పది సంవత్సరాల్లో ఝార్ఖండ్‌కు రూ. 3 లక్షల కోట్లు సమకూర్చాం' అని ప్రధాని మోడీ తెలియజేశారు. రాష్ట్ర ప్రగతికి బిజెపిఎన్‌డిఎ కట్టుబడి ఉన్నట్లు ఆయన పునరుద్ఘాటించారు. 'మేము ఝార్ఖండ్‌ను సృష్టించాం. మేము తీనిని అభివృద్ధి చేస్తాం. ఈ రాష్ట్రం ఏర్పాటును వ్యతిరేకించినవారు దీని అభివృద్ధి కోసం ఎన్నడూ పాటుపడబోరు' అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో అవినీతిపై కొరడా ఝళిపిస్తామని, ముఖ్యంగా నీట్ ప్రశ్న పత్రాల లీక్, నియామక మాఫియాలను లక్షం పడతామని ప్రధాని చెప్పారు. 'మాకు ఝార్ఖండ్‌లో మరి ఒక లక్ష్యం ఉంది. జెఎంఎం కాంగ్రెస్ సృష్టించిన, యువత భవితతో ఆటలాడుకున్న పేపర్ లీక్ మాఫియా, నియామక మాఫియా భరతం పడతాం. వారిలో ప్రతి ఒక్కరినీ కనుగొని జైలులో పెడతాం. వారి ప్లాన్లను ధ్వంసం చేస్తాను' అని మోడీ స్పష్టం చేశారు. ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా ఈ నెల 13, 20 తేదీల్లో నిర్వహించనున్నారు. వోట్లను 23న లెక్కించనున్నారు.



## నేడు మైలార్ దేవుపల్లి, షాపూర్, ఇబ్రహీం భాగ్‌లలో
# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్/శంషాబాద్/గండిపేట , నవంబర్ 10(నమస్తే ఉదయం)**

మైలార్ దేవ్ పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల మైలార్ దేవుపల్లి,బృందావన్ కాలనీ విద్యుత్ ఫీడర్ల పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం టాటానగర్ బృందావన్ కాలనీ ప్రగతి కాలనీ మోడల్స్ కాలనీ మైలార్ దేవుపల్లి గ్రామం రామకృష్ణ హిల్స్ ప్రాంతాలలో సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**మణికొండలో...**

ఇబ్రహీం భాగ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మణికొండ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటానికి ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శివాజీ నగర్, సెక్రటేరియట్ కాలనీ, సుందర్ గార్డెన్, గోల్డెన్ టెంపుల్, పైపులైన్ రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కే సంతోష్ కుమార్ తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

**షాపూర్ సెక్షన్‌లో...**

శంషాబాద్ మండలంలోని షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మల్కారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరమత్‌లర్ నిమిత్తం సోమవారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.

సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3.గంటల వరకు

మల్కారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని మల్కారం ,నానాజీపూర్ ,రాయన్నగూడ, కవెలిగూడ, రామాంజపురం. బోటిగూడ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని సూచించారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

---

## సమగ్ర కుటుంబ సర్వేపై
# ఆందోళన వద్దు..

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన చెందవద్దని అన్నారు. సర్వే సమాచారం అంతా గోప్యంగా ఉంచబడు తుందని, అన్ని రకాల అసమానతలు తొలగించేందుకే సర్వే చేపడుతున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లో పలుచోట్ల కొందరు ఇబ్బందులు కలిగించారు, అది సరైనది కాదని అన్నారు. కేవలం కులాల జనాభా తెలుసుకునేందుకే ఈ సర్వే చేస్తున్నామని తెలిపారు. సర్వేలో అన్ని వర్గాల ప్రజలు భాగ స్వాములు కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

**సర్వే ఫారంలో చేర్పులు, మార్పులు**

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 9వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా ఆరంభించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారంలో పలు అంశాలకు సంబంధించి చేర్పులు, మార్పులు చేశారు. కుల, మతాలు, సామాజిక వర్గానికి సంబంధించి 'ఏమి లేదు' అనే అంశాన్ని చేర్చడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. కులగణన చేపట్టాలని అసెంబ్లీ తీర్మానం చేసినప్పటికీ, ఒక కులగణన కాకుండా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే కూడా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు రాష్ట్ర కేబినెట్‌లో తీర్మానాన్ని కూడా ఆమోదించారు. ఈనెల 6వ తేదీ నుంచి సర్వే చేయాలని షెడ్యూల్ ఖరారు చేశారు. ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇవ్వడంతో పాటు పార్ట్ 1, పార్ట్ 2లో అనుబంధ ప్రశ్నలతో కలిపి 75 ప్రశ్నలను చేరుస్తూ రూపొందించిన సర్వే ఫారాన్ని గతనెల 29వ తేదీన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విడుదల చేశారు.

మొదట పంపిన సర్వే ఫారాన్ని ప్రింటింగ్ చేయించవద్దని, మరొక ఫారం పంపిస్తామని జిల్లా అధికారులకు ఉన్నతాధికారులు సమాచారం ఇచ్చారు. ఈ సర్వే ప్రత్యేకించి కుల గణన చేసేందుకేనని ప్రజలంతా భావిస్తున్నప్పటికీ కాలం నంబర్ 6లో ఉన్న 01 ఎస్సీ, 02, ఎస్టీ, 03 బీసీ, 04 ఓసీ అని ఉంటే మాత్రం దానిపై స్టిక్కర్ వేయాలని ఆదేశించారు. 5వ కాలంలో మతం, 6వ కాలంలో సామాజిక వర్గం, 7వ కాలంలో కులం అని ఇచ్చారు. ఎన్యూమరేటర్లకు ఇచ్చిన బుక్‌లెట్‌లో పేర్కొన్న కోడ్ నంబర్లను నమోదు చేయాలన్నారు. ఇందులో కొత్తగా 5వ కాలం 01లో ఏ మతం లేదు, 6వ కాలం 01లో ఏ సామాజిక వర్గం లేదు, 7వ కాలంలో కులానికి సంబంధించి ఏ కులం లేదు అనే అంశానికి కోడ్ 999 వేయాలని బుక్‌లెట్‌లో పేర్కొన్నారు. కులగణన ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని చెబుతున్న ప్రభుత్వం ఏ మతం లేదు, ఏ సామాజిక వర్గం లేదు, ఏ కులం లేదు అని పేర్కొనడంలో ఆంతర్యమేమిటని పలువురు అంటున్నారు. అలాగే రాజకీయ నేపథ్యానికి సంబంధించి 46వ కాలంలో నాలుగు ప్రశ్నలను తొలగించారు. ఆఫీస్ బేరర్‌లో మినిస్టర్, చైర్మన్, స్పీకర్, మొదలగు అనే అంశాలు, ఎన్ని టర్ములనే అంశాన్ని తొలగించారు.





అప్పుల బాధలు, ఆర్థిక ఇబ్బందులు భరించలేక సిరిసిల్ల పట్టణంలోని 37వ వార్డు, వెంకంపేటకు చెందిన నేతన్న దంపతులు బైరి అమర్ - స్రవంతి శనివారం సాయంత్రం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్

---

## వ్యవసాయ, ఉద్యాన కోర్సులలో ఏర్పడిన రెగ్యులర్ కోట సీట్లకు ఖాళీల భర్తీ కోసం
# ఈనెల 18 నుంచి మూడవ దశ కౌన్సెలింగ్

**- యూనివర్సిటీ రిజిస్ట్రార్ డి శివాజీ**



**రాజేంద్రనగర్, నవంబరు 10(నమస్తే ఉదయం):**

వ్యవసాయ, ఉద్యాన డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 18 వ తేదీ నుంచి మూడవ విడత కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. వ్యవసాయ, అనుబంధ కోర్సుల్లో సుమారు 213 ఖాళీలు ఏర్పడినట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డి. శివాజీ తెలిపారు.

ఈ కోర్సుల్లో ఏర్పడిన ఖాళీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బీఎస్సీ(హానర్స్) అగ్రికల్చర్ - 80, బీవీఎస్సీ - 08, బీఎస్సీ (హానర్స్) హార్టికల్చర్ - 70 బీఎస్సీ కమ్యూనిటీ సైన్స్ - 40, బిటెక్ ఫుడ్ టెక్నాలజీ - 15. ఈనెల 18 నుంచి జరిగే మూడవ దశ కౌన్సిలింగ్ ద్వారా ఈ కోర్సులలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. మూడవ దశ కౌన్సిలింగ్ షెడ్యూలు, వివిధ కోర్సుల్లో ఏర్పడిన ఖాళీలు తదితర వివరాలు విశ్వవిద్యాలయ వెబ్సైట్ www.pjtau.edu.inలో పొందవచ్చు అని ఆయన వివరించారు.

మెరిట్ ఆధారంగానే వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయంలోని డిగ్రీ కోర్సులలో ఏర్పడిన రెగ్యులర్ కోట ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని డిగ్రీ కోర్సుల ప్రవేశాల్లో ఎలాంటి మధ్య దళారుల ప్రమేయం ఉండదని వారి మాయ మాటలు నమ్మి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మోసపోవద్దని ఆయన సూచించారు.

---



శ్రీ వెంకటేశ్వర స్వామి ముఖద్వారం వద్ద ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కౌన్సిలర్లు

# కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, నవంబర్ 10(నమస్తే ఉదయం):**

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆదివారం విఐపి విరామ సమయంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ దర్శించుకున్నారు. మణికొండ మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి స్వామిని దర్శించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మొక్కలు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోపాటు, మణికొండ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, కావ్య శ్రీ రామ్, శైలజ తదితర కౌన్సిలర్లు ఉన్నారు.

---

# గ్యారేజీకి గ్యారంటీలు

(మొదటి పేజీ తరువాయి)

మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేశామని ఎఐసిసి అధికారి ట్విట్టర్ హ్యాండిల్‌లో ప్రచారం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ మోసం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 40లక్షల మందికి రుణమాఫీ చేశామని రేవంత్ అబద్దాలు చెప్పారు. ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ జరగాల్సి ఉంది. రుణమాఫీ చేశామని కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్‌లో పోస్టు చేసి మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేసుకుంటుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ 7 నెలలు ఆలస్యం చేయటంతో రైతులపై వడ్డీ భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు సిద్ధమా..?**

తెలంగాణలో మోసం చేసినట్లు మహారాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, దాదాపు ఏడాది పూర్తవుతున్న ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని విమర్శించారు. ఏ హామీలు అమలు చేశారో.. ఎక్కడ చర్చిద్దామో చెప్పాలని, ఆరు గ్యారెంటీల అమలుపై బహిరంగ చర్చకు సిద్ధమని హరీశ్‌రావు సవాలు విసిరారు. అభయహస్తంలో మొదటి హామీ మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పారని, ఆ హామీకే దిక్కులేదని, కానీ మహారాష్ట్రలో కోతలు కోస్తున్నారని మండిపడ్డారు.

రాష్ట్రంలో ఒక్కో మహిళకు రూ. 27,500 ప్రభుత్వం బాకీ పడిందని, కానీ రేవంత్ గ్లోబల్స్ ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రజలకు అబద్ధాలు చెప్పొద్దని, తెలంగాణలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని నిజాన్ని చెప్పాలని హితవు పలికారు. రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నారని, రైతు భరోసా ఇచ్చామని చెప్పగలరా? ప్రశ్నించారు. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ఇచ్చారా..? అని అడిగారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇచ్చారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా బోనస్ వస్తుందా రేవంత్ చెప్పాలని డిమాండ్ చేశారు.

**వందల ఇండ్లు కూలగొట్టామని చెప్పాల్సి ఉండే**

సిఎం రేవంత్ ఇండ్లు కూలగొట్టారు కానీ ఒక్క ఇళ్లు కట్టారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 11 నెలల్లో రాష్ట్రంలో ఒక్క ఇళ్లు కట్టలేదు కానీ.. వందల ఇండ్లు కూలగొట్టానని చెప్పాల్సి ఉండే అని విమర్శించారు. ఒక్కరికైనా 5 లక్షల భరోసా కార్డు ఇచ్చావా..? అని నిలదీశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ పెట్టిన ఘనత రేవంత్ ది అని అన్నారు. . నేడు విద్యార్థులను, నిరుద్యోగులను రోడ్డు మీదికి తెచ్చావని అన్నారు. రూ.4000 ఫించన్ ఇస్తానని వృద్ధులను మోసం చేశారు.. ఒక్కొక్కరికి రూ. 26 వేల పెన్షన్ కాంగ్రెస్ పార్టీ బాకీ పడిందని అన్నారు. 41 లక్షల మంది పెన్షన్ దారులకు ప్రభుత్వం బాకీ పడిందని.. ఇవన్ని అమలు చేయలేదని రేవంత్ చెబితే బాగుండేదని అన్నారు.10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ పచ్చి అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు.ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పి, కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చినట్టు మహారాష్ట్రలో చెప్పుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మోసం చేశానని మహారాష్ట్ర ప్రజలకు నిజం చెప్పాలని సూచించారు.

నోటిఫికేషన్ ఇచ్చింది లేదు..పరీక్షలు పెట్టింది లేదు..మరి ఎలా 50 వేల ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. అశోక్ నగర్ లైబ్రరీలో నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేయించిన ఘనత రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. అర్ధరాత్రి ఆడపిల్లలను అరెస్ట్ చేయించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని విమర్శించారు. ఉద్యోగాల భర్తీలో వైఫల్యంపై మహారాష్ట్రలో ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. జిఒ 29 పేరుతో ఎస్‌సి,ఎస్‌టి, బిసిలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ప్రశ్నించిన నిరుద్యోగులపై పోలీసులతో అణిచివేసే ప్రయత్నం చేశారని హరీశ్‌రావు విమర్శించారు.

---



# మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి కోసమే రాష్ట్రంలో కులగణన డ్రామా


(మొదటి పేజీ తరువాయి)

తారీఖున కామారెడ్డిలో కర్ణాటక సిఎం సిద్దరామయ్య సమక్షంలో బిసి డిక్లరేషన్ ప్రకటించి, అనేక హామీలిచ్చి ఓట్లు దండుకున్నారని వ్యాఖ్యానించారు. ఆ బిసి డిక్లరేషన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. 2004లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నపుడు కేంద్రంలో ఒబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కెసిఆర్ కోరారని గుర్తుచేశారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేస్తామని మంత్రి పొంగులేటి చెప్పారని, వాటిని ప్రకటించి ఎన్నికలకు వెళ్లాలని సూచించారు.

కెసిఆర్ ప్రభుత్వంలో 2014 నుండి 2024 దాకా చాలా పథకాలు అమలు చేశామని చెప్పారు. కొత్త పథకాలు పెట్టకపోగా ఉన్న పథకాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను ప్రజలు నిలదీస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఎందుకు కులగణన అని అడిగితే సమాధానం చెప్పలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. బిసిలకు మూడు లక్షల రూపాయల ఆదాయం ఉన్న కుటుంబానికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామన్న హామీ, బిసి యువతకు 10 లక్షల వడ్డీ లేని రుణం మర్చిపోయారని తెలిపారు. బిసిలకు ప్రత్యేకంగా లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పి రూ.20వేల కోట్లకే పరిమితం చేశారని మండిపడ్డారు. బిసి కాంట్రాక్టర్లకు అన్యాయం చేశారని, ఏడాదిలో మంత్రిత్వ శాఖలు పూర్తిచేయలేని అసమర్థ సిఎం రేవంత్ కొత్తగా బిసి, ఎంబిసిమంత్రిత్వ శాఖలు అనడం హాస్యాస్పదం అని అన్నారు. బిసి ఐక్యతా భవనాలు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. ముదిరాజ్‌లను బిసి ఏలోకి మార్చుతానని మరిచిపోయారని అన్నారు.

చేతివృత్తుదారులకు రూ.4 వేల పింఛను ఇస్తామని చెప్పి మార్చిపోయారని తెలిపారు. రెండో దశ గొర్రెల పంపిణీ ఏమైందని ప్రశ్నించారు. గీత కార్మికుల కోసం 5 ఎకరాల భూమి ఎక్కడ ఇచ్చారని నిలదీశారు. రేవంత్ సర్కార్ పాలనలో 34 మంది నేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. సిరిసిల్లలో ఒక నేత కార్మికుల జంట ఆత్మహత్య చేసుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డల గోస పుచ్చుకుంటున్నదని మండిపడ్డారు. రజకులకు 10 లక్షల ల్యాండ్రీ ఏర్పాటు ఎక్కడ అని ప్రశ్నించారు. బలహీనవర్గాలకి సిఎం బలమైన వెన్నుపోటు పొడిచారని వ్యాఖ్యానించారు. దమ్ముంటే.. మొగాడివి అయితే ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వరంగల్‌లో హామీ ఇచ్చిన రైతు డిక్లరేషన్ అమలు ఎప్పుడని ప్రశ్నించారు. ఒక్క రైతుకైనా రూ.500 బోనస్ ఇచ్చావా అని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఒక్కరికీ ఇచ్చినట్లు నిరూపించినా తాను రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా వదిలి పెట్టబోమని హెచ్చరించారు.

. కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న వారోత్సవాలు, విజయోత్సవాలకు దీటుగా పరిపాలనా వైఫల్యాల వారోత్సవాలను బిఆర్ఎస్ చేపడుతుందని చెప్పారు. సమావేశంలో మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎంఎల్‌సిలు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, రవీందర్ రావు, ఎంఎల్ఎ కౌశిక్ రెడ్డి, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, నన్నపనేని నరేందర్, కుడా మాజీ ఛైర్మన్ సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



క్రైస్తవ సోదరులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# చర్చిల అభివృద్ధికి కృషి చేస్తా..

**- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్**

**మల్కాజిగిరి, నవంబర్ 10(నమస్తే ఉదయం):** చర్చిల అభివృద్ధికి కృషి చేస్తా నని మల్కాజిగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు . ఆదివారం నియోజకవర్గం పరిధిలోనిగౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్ చర్చిలో జరిగిన హార్వెస్ట్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...చర్చిల అభివృద్ధి తన సంపూర్ణ సహకార అందిస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ దేవుని యందు భక్తితో మెలగాలని కోరారు. తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరుంధతి ఆసుపత్రి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ సమస్య వచ్చిన తనను సంప్రదించాలని తాను నిత్యం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, పాస్టర్ బక్క ఏలియా యేసు రత్నం ప్రదీప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు షాపూర్ సెక్షన్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శంషాబాద్,నవంబర్ 10(నమస్తే ఉదయం):** షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మల్కారం విద్యుత్తు సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమత్రా నిమిత్తం సోమవారం సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3.గంటల వరకు మల్కారం విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని మల్కారం ,నానాజీపూర్ ,రాయన్నగూడ ,కవెలిగూడ ,రామాంజపురం. బోటిగూడ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని సూచించారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# 35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

**గద్వాల, నవంబర్ 10(నమస్తే ఉదయం):** అక్రమంగా తరలిస్తున్న 35క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో మైలగడ్డ స్టేజ్ వద్ద ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆదివారం




తెల్లవారుజామున కేటిదొడ్డి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానం వచ్చి టిఎస్ యుడి 9171నంబర్ గల బొలేరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వాహనంలో సుమారు 35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. బాలస్వామి, లక్ష్మీనారాయణ, రమేష్, బాలస్వామిల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. రేషన్ కార్డు లబ్దిదారుల నుంచి ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా రాయచూరుకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.

# జిల్లా రైస్ మిల్లర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా రామలింగేశ్వర కామ్లే

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10(నమస్తే ఉదయం):** జోగుళాంబ గద్వాల జిల్లా రైస్ మిల్లర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా రామలింగేశ్వర కామ్లే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గద్వాలలో నూతన కార్యవర్గ సమావేశం



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా జి.సుదర్శన్, కోశాధికారిగా జి. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా జి.నరసింహులు, ఎం.నారాయణ, జాయింట్ సెక్రెటరీగా వినోద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సి.సతీష్ కుమార్, స్వామి, దినేష్, కె.ఈరన్న, మదన్ మోహన్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# వెంకటాపురం గ్రామంలో సీడ్ పత్తి దగ్ధం

**కేటిదొడ్డి, నవంబర్ 10(నమస్తే ఉదయం):** ప్రమాదవశాత్తు సీడ్ పత్తికి నిప్పు అంటుకోవడంతో పత్తి దగ్ధమైన ఘటన ఆదివారం కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బాపురం రంగస్వామి తన వ్యవసాయ పొలంలో సీడ్ పత్తి సాగు చేశాడు. సాగు చేసిన పత్తిని ఇంట్లో ఉంచగా ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో క్వింటా సీడ్ పత్తి కాలిపోయింది. దీంతో రైతుకు రూ.లక్ష మేర ఆస్తినష్టం వాటిలింది. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.



బుగ్గిపాలైన సీడ్ పత్తి

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలి: మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్, నవంబర్ 10(నమస్తే ఉదయం):** మున్సిపల్ కార్మికుల జీతాలు ట్రెజరీ ద్వారా చెల్లించాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ పరిధిలోని రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ కార్యదర్శి టి.ఆనంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశం రాంబాగ్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ & ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోమున్సిపల్లో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా కార్మికులందరికీ వేతనాలు అమలు చేయాలి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక కార్మికులకు న్యాయం జరుగుతుందని ఎంతో ఆశతో పర్మినెంట్ చేస్తారని కార్మికులందరూ ఎదురుచూస్తున్నారు. పర్మనెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు విధులు నిర్వహిస్తూ ప్రమాదశాస్త్రం మరణిస్తే కార్మికుల కుటుంబానికి 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు కార్మికులందరికీ పండుగ జాతీయ సెలవులు అమలు చేయాలి అన్నారు.

ఒకే సంస్థలో ఒకే పని చేస్తున్న పర్మనెంట్ కార్మికుడికి ఇచ్చే జీతం కాంట్రాక్టు కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు.పారిశుద్ధ్యం పనులు చేస్తున్నటువంటి




కార్మికులని చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో మంత్రులు , ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు, అధికారులు వస్తున్నారంటే ముందుగా మున్సిపల్ కార్మికుల చేత అని పనులు చేయిస్తారన్నారు. అలాంటి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం మరి దారుణం అన్నారు. కార్మికులు మరణిస్తే దాన సంస్కారాల ఖర్చు 30 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ నెలలో పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది.

అత్తాపూర్ డివిజన్ మున్సిపల్ సంగం రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి 27 మందితో కౌన్సిల్ సభ్యులను ప్రతిపాదించడం జరిగింది. కార్మికులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు:శ్రీను, కార్యనిర్వాక అధ్యక్షులు: శ్రావణ్, ఉపాధ్యక్షులు: ఎస్ భారతమ్మ ,వెంకటేష్,అనిల్ ప్రధాన కార్యదర్శి: మహేందర్ కుమార్, సహాయ కార్యదర్శిలు: అనిత, ఊర్మిళ, దుర్గాబాయి , కోశాధికారి:అబ్రహం,

కౌన్సిల్ సభ్యులు: డి.వెంకటమ్మ, యాదయ్య, నర్సమ్మ, జయంతు, రమల, సుజాత, పద్మ, కె.లక్ష్మి, దుర్గాబాయి, డొక్కలమ్మ, లక్ష్మి, శోభ, మరో 5 మందిని కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నారు.





# కొత్తకోట యం.బి. చర్చిలో కృతజ్ఞతార్పణల పండుగ

**కొత్తకోట, నవంబర్ 10(నమస్తే ఉదయం):** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని యం.బి సీయోను చర్చిలో కృతజ్ఞతార్పణల (కోతకాలపు పండుగ) ను క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కోతకాలపు పండుగ సందర్భంగా రెవ,, సైలెస్ రెజినల్డ్, డెస్టినేషన్ చర్చి పాస్టర్ హైదరాబాద్ వారు వాక్యోపదేశాన్ని అందించుటకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృతజ్ఞ తార్పణల పండుగ అంటే ఆయనను స్తుతించుడి, ఆయన నామమును ఘనపరచుడి, నీ,నా, పాపములు, కడగబడినందుకు ఏసుక్రీస్తు కు కృతజ్ఞ తార్పణలు



చెల్లించాలి అని బైబిల్లోని ప్రవచనాలను క్రైస్తవులకు బోధించారు.పండుగ సందర్భంగా యం బి చర్చ్ పెద్దలు, మహిళలు, యువకులు చిన్నారులతో చర్చి కిక్కిరిసిపోయింది పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కీర్తనలు పాడుతూ ఏసుక్రీస్తును ఆరాధించారు.


ఈ కార్యక్రమంలో సంఘ పాస్టర్ పి.ఆర్.మెన్నో సైమన్, సంఘ చైర్మన్ కే.కృపయ్య, సెక్రెటరీ బి.నిక్సన్, కోశాధికారి శ్యామ్, జయరాజ్, జె.రమేష్, ప్రియదర్శనం, జెసి.రత్నం, శ్రీనివాసులు,జాన్,జె.రాజు,ఎన్.ఆరోను,జె.రత్నం,కృష్ణయ్య,ఎస్ .బాబు,ఎస్.యోహాన్,యాకోబు,కృష్ణయ్య,జె.శ్రీను, ఏలియా, ఎస్.రాజశేఖర్, ఎన్.చంద్రశేఖర్ ఎన్.అయ్యన్న,ఎం. భాస్కర్, ఏ.దేవరాజ్, కే.సుజ్ఞానం, జె కే రాజు, ప్రవీణ్ కుమార్,కర్ణ కుమార్, మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న మహాసంకల్ప కోటిలింగాల ప్రతిష్ట కార్యక్రమాలు

## కార్తీకమాసంలో లోకకల్యాణార్థం కోటిలింగాల ప్రతిష్ట పూజలు

**కొత్తకోట, నవంబర్ 10(నమస్తే ఉదయం):** మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానము లో నూతనంగా నిర్మించిన ధ్యానమందిరంలో కార్తీకమాసం పురస్కరించుకొని ఆదివారం తొమ్మిదవరోజు కోటిలింగాల ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.

భక్తులు తమస్వహస్తాలతో పదకొండువేలశివలింగాలు ప్రతిష్టించే అపూర్వ కార్యక్రమం దేవస్థానము వారిచే ఏర్పాటు చేయగా ఆదోని వీర శైవ అగమ పాఠశాల అధ్యాపకులు,



అర్చకులు జగదీశ్వర స్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో జరుపగా భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో కోటిలింగాల ప్రతిష్టలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి, అనిల్ స్వామి,ఆలయ ధర్మకర్త రుమాళ్ళ మహేశ్వర్ భక్తులచే మొదట భక్తులచే రుద్రహోమం చేయించి పూర్ణాహుతి సమర్పించి కూష్మాండ బలి మహామంగళహారతి సమర్పించి అనంతరం పదకొండు వేల శివలింగాలు కలిగిన శివకోటి యంత్రాలకు రుద్రపఠనంతో భక్తిశ్రద్ధలతో అభిషేకం చేయించి భక్తుల స్వహస్తాలతో పదకొండు వేల శివలింగాలు ప్రతిష్ట చేయించారు. అనంతరం ప్రతిష్టలో పాల్గొన్న భక్తులందరికి ఆలయకమిటి వారు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి రుమాళ్ళ శేఖర్, కమిటీ సభ్యులు విశ్వనాథ్ , జగదీశ్వర్,రాజేష్, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకొండా వివరాలు పొందుపరచాలి: కలెక్టర్ సంతోష్

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (నమస్తే ఉదయం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి తప్పులు దొర్లకొండ సర్వేను విజయవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం గద్వాల మండలంలోని కుర్వపల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ఫారంలోని ప్రతి ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండాలని, పూర్తి అవగాహన చేసుకుని ఫారం నింపాలని అధికారులకు సూచించారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, ప్రజల నుండి వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యుమరేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సర్వే కొరకు 56 అంశాలు ఉన్నాయని ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలన్నారు. విధులలో అధికారులు ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వేని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవో ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గద్వాల మండలం కురువపల్లిలో ఇంటింటి సర్వే పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్



నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక
సోమవారం 11, నవంబర్ 2024



# "డ్రింకర్ సాయి" ఫస్ట్ లుక్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

"డ్రింకర్ సాయి" సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ ను స్టార్ డైరెక్టర్ మారుతి లాంచ్ చేశారు. "డ్రింకర్ సాయి" ఫస్ట్ లుక్, టైటిల్ ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయని ప్రశంసించిన మారుతి మూవీ టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు. త్వరలోనే "డ్రింకర్ సాయి" సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.





## 'కంగువా'లో పాట పాడిన శ్రద్ధా దాస్

ఇనటిగా శ్రద్ధా దాస్‌కి మంచి పేరు ఉంది. ఇక ఇప్పుడు ఆమె ప్రొఫెషనల్ ప్లేబ్యాక్ సింగర్‌గా మారిపోయారు. ఇప్పుడు ఆమెను గాయనిగా ప్రేక్షకులకు దేవీ శ్రీ ప్రసాద్ పరిచయం చేస్తున్నారు. సూర్య నటించిన పాన్ ఇండియా చిత్రం కంగువాలో శ్రద్ధా దాస్ ఓ పెప్పీ సాంగ్‌ను ఆలపించారు. సూర్య, దిశా పటాని, బాబీ డియోల్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కించిన ఈ చిత్రం నవంబర్ 14న రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కంగువా చిత్రంపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. కంగువా నుంచి వచ్చిన యోలో పాట అందరినీ అలరించింది. యూట్యూబ్‌లో ఇప్పటికే మిలియన్ల వ్యూస్ సాధించింది. దేవి శ్రీ ప్రసాద్, శ్రద్ధా దాస్, సాగర్ గాత్రం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

రాకేందు మౌళి సాహిత్యం అందరినీ ఆకట్టుకుంది. యోలో పాటలోని శ్రద్ధా దాస్ గాత్రం అందరినీ ఆకట్టుకుంటోంది.

# వాసు లాంటి క్యారెక్టర్ దొరకడం యాక్టర్‌గా నా అదృష్టం: వరుణ్ తేజ్

**మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్ తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మట్కా' నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.**

### 'మట్కా' కథ ఎలా ఉండబోతోంది ?

వాసు అనే అబ్బాయి కథే మట్కా. తను బర్మా నుంచి శరణార్థి గా వైజాగ్ వస్తాడు. 1958 నుంచి 82 వరకు తను అంచెలంచెలుగా ఎలా ఎదిగాడు అనేది చూపిస్తాం. వాసు అనే అబ్బాయి లైఫ్ స్టోరీ ఇది.

### మట్కా కింగ్ రతన్ ఖత్రి క్యారెక్టర్ తో వాసుకి పోలిక ఉందా?

డైరెక్టర్ ఈ కథని తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా చేద్దామని భావించారు. రతన్ ఖత్రి ది ముంబై నేపథ్యం. తను పాకిస్తాన్ నుంచి ముంబై వచ్చారు. పైగా ఆయన చేసిన పనులను జనాలు రూమర్స్ లా మాట్లాడుకోవడమే తప్పితే కొన్నిటికి ఆధారాలు లేవు. సెల్ ఫోన్స్ లేని రోజుల్లో దేశం మొత్తం ఒకే నెంబర్ ని ఒకే రోజు పంపించడాని చెప్తుంటారు. తను ఎలా పంపించాడో ఎవరికీ తెలియదు. మా డైరెక్టర్ ఒకవేళ తనే మట్కా కింగ్ అయి ఉంటే తను ఎలా చేసేవారో అని ఆలోచించి ఆయనకు వచ్చిన ఐడియాస్ తో వాసు క్యారెక్టర్ ని డిజైన్ చేశారు.

### వాసు క్యారెక్టర్ కోసం ఎలాంటి హోం వర్క్ చేశారు?

మేజర్ హోంవర్క్ అంటే డైరెక్టర్ తో చాలా టైం స్పెండ్ చేశాను. చాలాసార్లు స్క్రిప్ట్ చదివాను. క్యారెక్టర్ లోకి తీసుకు రావడానికి అది చాలా హెల్ప్ చేస్తుంది. చదువుతున్నప్పుడే వాసు క్యారెక్టర్ ఎలా ఉంటుందో ఒక అంచనాకొస్తాం. దానితో ఒక స్ట్రక్చర్ బిల్డ్ అవుతుంది. తను ఎలా కూర్చుంటాడు? ఎలా నడుస్తాడు? ఎలా సిగరెట్ కాలుస్తాడు? ఇవన్నీ ఒక చదువుతున్నప్పుడే ఐడియా వచ్చేస్తుంది.

ఇక ఉత్తరాంధ్ర యాస విషయానికి వస్తే వాసు బర్మా నుంచి వస్తాడు కాబట్టి తను ఆ యాస మాట్లాడాల్సిన అవసరం బిగినింగ్ లోనే ఉండదు. ఆ క్యారెక్టర్ జర్నీ జరుగుతున్న కొద్దీ అక్కడ యాస పడుతుంది. తన ఏజ్ పెరిగిన కొద్దీ తన క్యారెక్టర్ తో పాటు బ్యాడీ లాంగ్వేజ్, యాస పాలిష్ అవుతుంది.

మట్కా ప్రొడక్షన్ డిజైన్ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది. షూటింగ్ లొకేషన్లో అవతలి యాక్టర్‌తో కూర్చుని మాట్లాడుతున్నప్పుడు ఆయన ఇచ్చిన రెస్పాన్స్ కూడా హెల్ప్ అయ్యింది. సినిమా కోసం స్క్రిప్ట్ రీడింగ్ సెషన్స్ కూడా చేశాం.



### కరుణ కుమార్ గత సినిమాల్లో కుల వివక్ష అనేది ఎక్కడో అండర్ లైన్ గా ఉంటుంది. ఇందులో ఎలాంటి పాయింట్ ని టచ్ చేశారు?

మట్కా సందేశాత్మక చిత్రం కాదు. ఇది ప్రాపర్ కమర్షియల్ మాస్ ఫిలిం. వాసు క్యారెక్టర్ లో తనకి ఎవడూ హెల్ప్ చేయడనే ఒక బాధ, కోపం కనిపిస్తుంది. వాసు క్యారెక్టర్ తో ట్రావెల్ చేస్తున్న కొద్దీ తను చెప్పేది కొన్నిసార్లు నిజం అనిపిస్తుంది. కొన్నిసార్లు పాపమనిపిస్తుం. కొన్నిసార్లు ఆ క్యారెక్టర్ మీద కోపం కూడా వస్తుంది. ప్రతి ఈ మనిషిలో ఐదేళ్ల కు ఒకసారి తన వ్యక్తిత్వం ఎక్కడో చోట మారుతూ ఉంటుంది. వాసు క్యారెక్టర్ లో ఇవన్నీ కనిపిస్తాయి. ఈ దేశంలో చెలామణి అయ్యే ప్రతీ రూపాయిలో 90 పైసలు ఒక్కడే సంపాదిస్తాడు. మిగతా 10 పైసల గురించి 99 మంది కొట్టుకుంటారు. వాసు ఆ ఒక్క పెర్సెంట్‌లో వుండాలనుకుంటాడు. ఇది కాన్సెప్ట్ అఫ్ ది ఫిల్మ్.

### ఈ సినిమాని ఒప్పుకోవడానికి ప్రధాన కారణం?

మట్కా సినిమాని ఒప్పుకోవడానికి వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ రీజన్ క్యారెక్టరైజేషన్. చాలా స్ట్రాంగ్ గా రాసిన క్యారెక్టర్ ఇది. మంచి, చెడు అని కాదు.. ఆడియన్స్ థియేటర్స్ లో కూర్చున్నప్పుడు ఒక క్యారెక్టర్ తో కనెక్ట్ అవ్వాలి, ఆ క్యారెక్టర్ తో ట్రావెల్ అవ్వాలి, వాడు గెలవాలనుకోవాలి, వాడిని ప్రేమించాలి.. అదే కమర్షియల్ సినిమా ఫార్ములా. అలా చూసుకుంటే వాసు క్యారెక్టర్ తో ఆడియన్స్ అందరూ కనెక్ట్ అవుతారు. 60, 70 టైమ్స్ లోకి ఆడియన్స్ వెళ్తారు. రెండున్నర గంటలు వాసు తో పాటు ట్రావెల్ అవుతారు. మాస్ ఆడియన్స్ ని టార్గెట్ చేసి చేసిన సినిమా ఇది. అభిమానులందరికీ నచ్చేలా వుంటుంది.

# కిరణ్ అబ్బవరం సినిమాను వదల్లేదు

కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన చిత్రం 'క'. తన్వీరామ్, నయన సారిక హీరోయిన్స్‌గా నటించిన ఈ చిత్రానికి సుజీత్, సందీప్ దర్శకులు. చింతా గోపాల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేశారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం సంచలన విజయం దిశగా పయనిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం గ్రాండ్



సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న బన్నీవాస్ 'క' టీమ్‌ను అభినందించారు. ఆయన మాట్లాడుతూ "నాకు మనస్ఫూర్తిగా అనిపిస్తే తప్ప నేను ఇలాంటి వేడుకలకు రాను. ఈసినిమా గురించి మనస్ఫూర్తిగా మాట్లాడాలి అని అనుకున్నాను. అందుకే వచ్చాను. నాకు ఈ సినిమా నిజంగా బాగా నచ్చింది. నేను ఎన్నో కథలు విన్నాను. ఎన్నో వందల కథలు వినడం వల్ల సినిమా గురించి ఎంతో కొంత ఎక్స్‌పెక్ట్ చేస్తాం. కానీ ఈ సినిమా క్లైమాక్స్ నేను ఎక్స్ పెక్ట్ చేయలేదు. ఇలాంటి పతాక సన్నివేశాలు వస్తాయని నేను గెస్ చేయలేదు. ఈ మధ్య కాలంలో గ్రేట్ స్క్రీన్‌ప్లే ఇది. స్క్రీన్‌ప్లేలో చిన్న తప్పు కూడా లేదు.. ఈ మధ్య కాలంలో చూసిన బెస్ట్ స్క్రీన్‌ప్లే ఇది. పతాక సన్నివేశాల్లో ఈ సినిమా స్క్రీన్‌ప్లే విషయంలో క్లాప్స్ పడ్డాయి. మీరు ఎంత గొప్ప రచయిత అయినా ఈ సినిమా క్లైమాక్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తే మీరు దేవుళ్లతో సమానం.ఈ సినిమాలో పనిచేసిన అందరికి శుభాకాంక్షలు. అందరికి మంచి భవిష్యత్ వుండాలని కోరుకుంటున్నాను.

ఈ నిర్మాత గట్స్ అభినందనీయం. ఈ సినిమా బడ్జెట్ విని షాక్ అయ్యాను. కిరణ్, వంశీ నాకు నా మనసుకు దగ్గరయిన వ్యక్తులు. వంశీ నందిపాటి నాకు రేట్ చెప్పకుండా కొన్నాడు. రేట్ తెలిసి షాక్ అయ్యాను. నాకు కూడా ఈ నెంబర్ తెలిసి కంగారు పడ్డాను. సినిమా చూసిన తరువాత వీళ్ల క్యాలికేలేషన్స్ వంశీ నమ్మకం నిజమైంది. సక్సెస్ పాయింట్ వద్దకు వెళ్లే వరకు ఫైట్ చేయాలి. ఈ టీమ్ మరిన్ని విజయాలు అందుకోవాలి అన్నారు.

# "ధూం ధాం" సినిమాకు ప్రేక్షకుల నుంచి ఎక్స్ లెంట్ రెస్పాన్స్


చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన ఈ సినిమా సకుటుంబంగా ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్ ను హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో చేతన్ కృష్ణ మాట్లాడుతూ – మా "ధూం ధాం" సినిమాకు ప్రేక్షకుల దగ్గర నుంచి ఎక్సలెంట్ రెస్పాన్స్ వస్తోంది. మీడియా నుంచి కూడా చాలా మంచి రివ్యూస్ వచ్చాయి. నిన్న (ఫ్రైడే) మార్నింగ్ నుంచి రాత్రి వరకు ప్రతి షోకు థియేటర్స్ లో ఫుట్ ఫాల్స్ పెరిగాయి. సినిమా చాలా బాగుందంటే తప్ప ఆడియెన్స్ బయటకు రాని ఈ ట్రెండ్ లో మా మూవీకి 70, 80 పర్సెంట్ హౌస్ ఫుల్స్ కావడం సంతోషంగా ఉంది. సినిమాలో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ ఉంటుందని మేము ముందునుంచీ చెబుతూ వస్తున్నాం. ఆ ఎంటర్ టైన్ మెంట్ కే ఆడియెన్స్ కనెక్ట్ అవుతున్నారు అన్నారు.



## భరత్ రామ్ హీరోగా

# 'ఏ రోజైతే చూశానో నిన్ను'

చెక్, బుర్రకథ, రంగ రంగ వైభవంగా వంటి సినిమాల్లో చైల్డ్ హీరోగా నటించిన భరత్ రామ్ హీరోగా ఇనావర్స్ సినిమా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ హౌస్ నుంచి స్క్రీన్ ప్లే మరియు విజువల్ ఎఫెక్ట్స్ లో సుపరిచితుడు అయిన రాజు బొనగాని దర్శకత్వంలో వస్తున్న సినిమా 'ఏ రోజైతే చూశానో నిన్ను'. గతంలో మహేష్ బాబు, నాగర్జున, రవితేజ, హీరోలుగా ఇనావర్స్ సినిమా ఫ్యాక్టరీ నుంచి ఎన్నో విజయవంతమైన సినిమాలు రాగా ఇప్పుడు భరత్ రామ్‌ని హీరోగా పరిచయం చేస్తూ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన మ్యూజిక్ సిటింగ్స్ జరుగుతున్నాయి. అతి త్వరలో హీరోయిన్‌ను కూడా ఎంపిక చేసి డిసెంబర్‌లో షూట్ మొదలు పెడుతున్నట్టుగా మేకర్స్ తెలిపారు.



**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733